



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జూలై 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

### వనమహోత్సవానికి ఉమ్మడి ఖమ్మంలో పైలెట్ ప్రాజెక్టు

### కొత్తగూడెంలో జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

భద్రాద్రి కొత్తగూడెం: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. 2,600 మంది పిల్లలు ఉండే క్యాంపస్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని, 25 ఎకరాలకు పైగానే స్థలాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాల న్నారు. కొత్తుగూడెంలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథుకాల అమలు, అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో భట్టి మాటుట్లుడారు. హరితహారం పేరుతో విరివిగా మొక్కలు నాటామని గత ప్రభుత్వం చెప్పుకుందని, ఉమ్మడి జిల్లాలో ఏదైనా ఒక మేజర్ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని గడిచిన పదేళ్లలో అక్కడ నాటిన మొక్కలు ఎన్ని? చేసిన ఖర్చు ఎంత? ఇప్పటివరకు బతికి ఉన్న మొక్కలు ఎన్ని అనే కచ్చితమైన వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను అనుసరించి రాబోయే రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని లోపరహితంగా

(మిగతా 2వ పేజీలో)

## సింగపూర్‌తో గ్యాప్ సరిచేయడానికే వచ్చాను: సీఎం చంద్రబాబు

సింగపూర్ లో తెలుగు వారితో సీఎం చంద్రబాబు సమావేశం

సింగపూర్ మళ్లీ ఏపీ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చన్న చంద్రబాబు

కానీ జరిగిందేమిటో వారికి వివరిస్తానని వెల్లడి



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన తొలిరోజున ఏపీఎన్ఆర్ టీ భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగపూర్ తో పాటు, పొరుగున్న మరో ఐదు దేశాల నుంచి తెలుగు ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం... గౌరవం. నీతి, నిజాయతీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వెర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు

(మిగతా 2వ పేజీలో)



## నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు

### కాంగ్రెస్ పాలనలో అంతటా అవినీతి, అక్రమాలే

### 20 నెలల్లో విషాహారంతో అనేకమంది విద్యార్థులు మృతి


### ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో కేటీఆర్ మండిపాటు

వరంగల్: తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్లు నారా చంద్రబాబునాయుడికి, నిధులు రాహుల్‌గాంధీకి, నియామకాలు చంద్రబాబు తొత్తులకు ఇస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగి ప్రజాధనం లూటీ అవుతోందని ఆరోపించారు. కేటీఆర్ ఆదివారం హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద పరకాలలో 'పోచంపల్లి పౌండేషన్'ఆధ్వర్యంలో మహిళలకు కేసీఆర్ కిట్లు, కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సదస్సులో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో 111 మంది గురుకుల విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయినట్టు తెలిసిందని ఆందోళన

(మిగతా 2వ పేజీలో)



## నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



## నేడో రేపో పీసీ ఘోష్ కమిషన్ నివేదిక



## ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి



## చేతగానితనం వల్లే వరుస ఘటనలు

### ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించిన హరీశ్

నాగర్‌కర్నూల్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం వల్లే పాఠశాలల్లో వరుస గా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఉయ్యాలవాడలోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 80 మంది వరకు విద్యార్థులు ఆస్ప త్రిలో చేరారని చెప్పారు. ఇటీవల కాలంలోనే జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి బీసీ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్, హుజూరాబాద్ బీసీ గురుకులంలో ఎలుకలు కరిచి విద్యార్థులు ఆస్పత్రిలో

(మిగతా 2వ పేజీలో)

## దమ్ముంటే చర్చకు రా..

### కెటిఆర్‌కు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్

ఉమ్మడి కరీంనగర్ : ఎపి బిజెపి ఎంపి సిఎం రమేశ్ చేసిన ఆరోపణలు అబద్ధమని చెబుతున్న కెటిఆ ర్ అందుకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం ఇక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నేను సవాల్ చేస్తున్నా. .వేదికను ఏర్పాటు చేస్తా..సిఎం రమేశ్‌ను తీసుకొస్తా. ఆధారాలతో సహా వివరిస్తా. డేట్, టైం ఫిక్స్ చెయ్%ొ% దమ్ముంటే చర్చకు ' అని సవాల్ చేశారు. 'సిఎం రమేశ్ కూడా ఇదే చెబుతున్న డు కదా? "కవితను జైలు నుండి విడిపిస్తే విలీనం చేస్తామని కెసిఆర్ కొడుకు ప్రతిపాదిస్తే%ొ% బిజెపి ఒప్పుకోలేదు. అది జరగని పని. అవినీ తి, కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్‌ను విలీనం చేసుకోవడమే ఉండదు" అని తేల్చిచెప్పారు కదా? అని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి కనీస గౌరవం ఇవ్వాలనే సోయి లేకుండా హౌలే, వాడు, నీ బొంద అని కెటిఆర్ మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస సంస్కారం లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. కాంగ్రెసోళ్లకు సిగ్గు లేదు%ొ%చేతకాని దద్దమ్మలు వాళ్లు అని వ్యాఖ్యానించారు. ప్రధానిని, బిజెపి నేతలను దూషిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తమ కార్యకర్తలే నీ సంగతి చూస్తారని కెటిఆర్‌ను ఘాటుగా హెచ్చరించారు. అడ్డగోలుగా సంపాదించిన సొ మ్ముతో బలిసి సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారం రాయిస్తూ తమపై దుష్ప్రచారం చేస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్



ప్రభుత్వం ఇచ్చేది అది బిసి డిక్లరేషన్ కాదని ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలవుతున్నాయని, అదనంగా బిసిలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు న్నారని ఆరోపించారు. అంటే తెలంగాణలో వంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతోందని మండిపడ్డారు. అట్లాంటప్పుడు అది బిసి డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే"అని స్పష్టం చేశారు. బిసి జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బిసిలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి

(మిగతా 2వ పేజీలో)



## రాంచందర్‌రావు ఫైటర్ కాదు రైటర్

### ::: బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్ : ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాంచందర్‌రావు రైటర్ మాత్రమేనని, ఫైటర్ కాదని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. కానీ వ్యక్తిగతంగా ఆయన మంచి వ్యక్తి అన్నారు. అమిత్ షా తనకు ఫోన్ చేశారని, బీజేపీలో చేరతారని వస్తున్న వార్తలపై ఆ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. అవన్నీ ఫేక్ వార్తలు అని, అమిత్ షా

(మిగతా 2వ పేజీలో)

# నాగోల్‌లో ఘనంగా 45వ మహంకాళి పోచమ్మ శ్రావణమాస బోనాల మహోత్సవం

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలుకు బోనాలు ప్రతీక.. బద్దం ధనుంజయ్ గౌడ్







ఎల్ బి నగర్ నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : నాగోల్ లో 45వ మహంకాళి పోచమ్మ బోనాల జాతరను నవ చైతన్య యువజన సంఘం, శ్రీ శ్రీ మహంకాళి, పోచమ్మ మరియు మైసమ్మ దేవస్థానల కమిటీల ఆధ్వర్యంలో శ్రావణమాసం బోనాలని ఘనంగా నిర్వహించారు, మధ్యాహ్నం మహంకాళి అమ్మవారికి బోనాల సమర్పణ, నాగోల్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ, కట్ట మైసమ్మ, ముత్యాలమ్మ, ఈదమ్మ మరియు ఇతర గ్రామ దేవతలకు అమ్మవార్లకు బోనాల సమర్పణ చేశారు. సాయంత్రం పోచమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించారు,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా డప్పు దరువులు, పోతరాజుల విన్యాసాలు, శివశత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు, చేస్తూ ఘనంగా నిర్వహించారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగోల్ గ్రామ కమిటీ అధ్యక్షులు- బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీక అన్నారు నాగోల్ లో గత 45 సంవత్సరాలుగా ఆషాడ మాసం, శ్రావణమాసంలో అంగరంగ వైభవంగా భవనాలను నిర్వహిస్తున్నందుకు గర్వపడుతున్నానని అన్నారు. నాగోల్ లో ఉన్న నవ చైతన్య యువజన సంఘం, మహంకాళి, పోచమ్మ, మైసమ్మ దేవస్థానాల కమిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా బోనాలు నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు

బోనాల మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మాజీ శాసనమండలి సభ్యులు ఎగ్గే మల్లేశం, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు పలు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు

ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్, ఎగ్గే మల్లేష్, నాగోల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, మహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్ బద్దం మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు రావుల రాజు గౌడ్, కార్యదర్శి కందికంటి కన్నా గౌడ్, కోశాధికారి బద్దం నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్ గౌడ్, శ్రీ పోచమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ చింతల సురేంద్రనాథ్ యాదవ్, ఉపాధ్యక్షులు అనంతుల రాజ్ రెడ్డి, కార్యదర్శి చెక్క చిరంజీవి గౌడ్, కోశాధికారి చంద్రశేఖర్ ఆజాద్, ప్రధాన కార్యదర్శి వెబ్బరి మల్లేష్ కుమార్, నవ చైతన్య యువజన సంఘం ఉత్సవ కమిటీ బద్దం ప్రదీప్ గౌడ్, సిద్దుల రాంబాబు, సిహెచ్ అర్జున్ కుమార్, కందికంటి కుమార్ గౌడ్, పల్లె శంశాంక్ గౌడు, బద్దం శరన్ తేజ్ గౌడ్, మనీ గణేష్ కురుమ, రావుల సాయి గౌడ్, డప్పు ధనరాజ్, చింతల ప్రవీణ్ కుమార్ యాదవ్, పూస విశాల్, వస్త్రాం శ్రీకాంత్, నడిగడ్డ అనిల్ కుమార్, తదితరులు శ్రావణమాసం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

# సగర్లను బీసీడీ నుంచి బీసీ ఏలకు మార్చాలి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సీట్లు కేటాయించాలి .. సగర కళ్యాణ నిర్మాణం చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే మేగారెడ్డి





వనపర్తి, వార్త మిర్రర్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా సగర సంగం ప్రమాణస్వీకారంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి, పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సాగరులను బీసీ డీ నుండి బీసీ ఏలకు మార్చేలా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ ఎమ్మెల్యేలను కోరారు. మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సంఖ్యలో సర్పంచులు మరియు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి సీట్లు కేటాయించాలని కోరారు. మొదటగా జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్ నీ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు ప్రధాన కార్యదర్శి కోశాధికారిని కూడా సన్మానించారు.ఈ సమావేశం ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ బీసీ డీ నుంచి బీసీలకు మార్చే విధంగా ముఖ్యమంత్రితో చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. వనపర్తి నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన భగీరథ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల ప్రాతిపదికన సీట్లో కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు మరియు జెడ్పిటిసిలు మరియు మున్సిపల్ చైర్మన్ లకు అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా సగర సంగం అధ్యక్ష కార్యదర్శులను శాలువా పూలమాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ మీర్పేట్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్రవంతి, రాష్ట్ర మాజీ మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి జిల్లా సాగర సంగం మహిళా అధ్యక్షురాలు చిలక జ్యోతి,వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, చీర్ల ఆంజనేయులు, వనపర్తి టౌన్ యూత్ అధ్యక్షుడు చీర్ల మహేష్ సాగర్ , వినోద్ సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీర సాగర్, వనపర్తి జిల్లా మండలాల సగర అధ్యక్షులు సగర నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



# దమ్ముంటే చర్చకు రా..

కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. 50 శాతం రిజర్వేషన్ల గేట్లను బద్దలు కొట్టడం ద్వారా హిందుత్వాన్ని దెబ్బకొడతామంటూ మొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పత్రికల్లో చూసి హిందువులంటే ఎంత ద్వేషమో ఆయన మాటల్లోనే అర్ధమవుతోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం ఓట్ల కోసమే పెద్దమ్మగుడి కూల్చివేత అని ఆరోపించారు. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జూ బ్లిహిల్స్ ఉప ఎన్నిక జరగబోతోంది కాబట్టి ఆ నియోజకవర్గంలో 30 శాతం ఓట్లున్న ఒక వర్గం వారిని సంతృప్తిపరిచేందుకు పెద్దమ్మ గుడిని కూల్చినట్లు అర్ధమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి..లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తామని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల్లో కూడా బిజెపి అత్యధిక స్థానాలు గెలవబోతోందని జోస్యం చెప్పారు. ఎందుకంటే.. గ్రామాల్లో నిధులు ఎవరిస్తున్నారు? కేంద్రమే ఇస్తోంది కదా? మరి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలి? ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

# యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

**మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..**

మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే చేపపిల్లల పెంపకం బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే యోచనలో ఉన్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.గతంలో నిర్మించిన, మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వివరాలను గ్రామాల వారీగా సేకరించాలని, వీటిని ఆగస్టు 15లోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వానాకాలంలో వరద ముప్పు ఎదుర్కొనేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు

వ్యక్తంచేశారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో పదుల సంఖ్యలో విద్యార్థులు మరణిస్తే ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు. మీ పిల్లలకు ఇలాంటి విషాహారమే పెడతారా? అని ప్రశ్నించారు. అందాల పోటీలకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు, వారిని చూసి సొంగకార్చే వారి కోసం ఒక్కో భోజనానికి రూ.లక్ష చెల్లించిన ఈ ప్రభుత్వం.. విద్యార్థులకు రూ.150 వెచ్చించలేదా? అని ప్రశ్నించారు.

**కాళేశ్వరం కుట్ర వెనుక కాంగ్రెస్ ఉందేమో..**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ పియర్‌లు కుంగడానికి కాంగ్రెస్ నేతలే కుట్రచేశారా? అన్న అనుమానం కలుగుతోందని కేటీఆర్ అన్నారు. టెక్స్‌టైల్ పార్కులో రూ.137 కోట్ల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో రూ.297 కోట్లకు పెరిగాయని ఆరోపించారు. కాల్వ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.167 కోట్లు దోచుకోవాలనుకున్నారని ధ్వజమెత్తారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామని తెలిపారు. తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేల బాకీ ఉందని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఆడబిడ్డలు కర్రుకాల్చి వాత పెట్టాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత ఇజ్జత్ లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే చూస్తున్నానని దుయ్యబట్టారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ ఉన్నారు.

# ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. మృతులపై మొత్తం రూ. 17 లక్షల రివార్డు ఉంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు బాసగూడ, గంగలూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దక్షిణ-పశ్చిమ కారిడార్‌లో మావోయిస్టుల కార్యకలాపాలపై నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ ప్రారంభించాయి. నిన్న సాయంత్రం ప్రారంభమైన కాల్పులు రాత్రంతా అడపాదడపా కొనసాగాయి. మృతి చెందిన మావోయిస్టులను హుంగా, లక్కె , భీమే, నిహాల్ అలియాస్ రాహుల్ గా గుర్తించారు. వీరంతా నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందినవారని అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా సిబ్బంది భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్, ఒక ఇన్‌సాస్ రైఫిల్, ఒక .303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఒక బీజీఎల్ లాంచర్, ఒక సింగిల్ షాట్ 315 బోర్ రైఫిల్, ఒక ఏకే-47 ఉన్నాయి. అనేక మ్యాగజీన్‌లు, లైవ్ రౌండ్లు, గ్రనేడ్‌లు, బీజీఎల్ సెల్‌లు, మావోయిస్టు సాహిత్యం, నిత్యావసర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు.

# నేడో రేపో పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై సుదీర్ఘ విచారణ నిర్వహించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఒకటిరెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. జస్టిస్ చంద్రఘోష్ ఆదివారం హైదరాబాద్‌కు చేరుకోగా, ఆయనకు విమానాశ్రయంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్, సీఈ విజయ్‌భాస్కర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండగా, ఆలోపే ప్రభుత్వానికి నివేదికను సమర్పించేందుకు జస్టిస్ ఘోష్ ఏర్పాట్లు చేసుకున్నారు. నివేదికలోని అంశాలు బయటకి పొక్కకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బరాజ్ కుంగిపోగా.. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడి నీళ్లు సీపేజీ అయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బరాజ్‌ల నిర్మాణంలో సాంకేతిక లోపాలతో పాటు అవినీతి ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 16 నెలలకు పైగా విచారణ నిర్వహించింది.

# నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర సచివాలయంలో సమావేశం కానుంది. రాష్ట్రంలో పంచా యతీ ఎన్నికలు, వర్షాకాల అసెంబ్లీ సమా వేశాల నిర్వహణపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న బిల్లు, గో సంరక్షణ విధివిధానాలపై సైతం చర్చించి మంత్రివర్గం ఆమోదించనుంది. కేంద్రం తీసుకున్న విధాన నిర్ణయం ఆధా రంగా ప్రైవేటు క్యాబ్ సేవలను రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావ డం వంటి అంశాలపై సైతం మంత్రివర్గ భేటీలో చర్చించే అవకాశం ఉంది.

# చేతగానితనం వల్లే వరుస ఘటనలు

చేరారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 20 నెలల సమయంలో రాష్ట్రంలోని గురుకు లాల్లో 100 మంది విద్యార్థులు చనిపోయారని, అయినా సీఎం రేవంత్ రాతి గుండె కరగడం లేదన్నా రు. విద్యాశాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయన సొంత జిల్లాలోనే రోజుకో సంఘటన జరుగుతుంటే ఏమనాలని ప్రశ్నించారు. తాము పాఠశాలను సందర్శించేందుకు వస్తున్నామని తెలిసి, విద్యార్థుల ను చికిత్స మధ్యలోనే హడావుడిగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారన్నారు.గురుకులాల్లో చోటు చేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా కేసు స్వీకరించాలని రెండు చేతులు జోడించి హరీశ్‌రావు అభ్యర్థించారు. పాఠశాలను సందర్శించిన వారిలో మాజీమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు ఉన్నారు.



## ఎకం యుఎస్ఎ ఆర్థిక సహాయం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాల అందజేత

మిర్యాలగూడ జులై 27:-( వార్త మిర్రర్)రోటరీ క్లబ్ మిర్యాలగూడ,ఏకం యూఎస్ఏ సహకారంతో రోటరీ క్లబ్, ఖమ్మం( రోటరీ ట్రస్ట్) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ పాదములు ఇచ్చేందుకు శిబిరం నిర్వహించారు. దివ్యాంగులు 150 మందికి కృత్రిమ పాదాలు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ రేపాలఅంతయ్య, రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు రాయపూడి భవాని, సీనియర్ సభ్యులు, క్లబ్ సభ్యులు గౌరు దయాకర్, కుక్కడపు రామ్మూర్తి, రంగా హరినాథ్, మాధవరపు సుబ్రహ్మణ్యం, ఇన్నర్ వీల్ కార్యవర్గ సభ్యులు, మిల్లర్లు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు

మిర్యాలగూడ,జూలై 27:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో రాష్ట సీఎం ఎ.రేవంత్రెడ్డి పైన అసత్య, నిరాధార ఆరోపణలు చేసినందుకు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అనంతరం అజహరుద్దీన్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ, దమ్ముంటే తాను చేసిన మాటలకి కట్టుబడి నిరూపించాలని లేని యెడల తెలంగాణలో ఎక్కడికి వెళ్లిన అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్టంలో గతంలో ఎప్పుడు చూడని అభివృద్ధి రేవంతన్న ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నాడు అని విమర్శించాడు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ సిఎంకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. లేకుంటే రోడ్ల మీద తిరగనివ్వమని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పర్వేజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నామ అజయ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు నాగునాయక్, సల్మాన్, సతీష్ నాయుడు, మాడ్గులపల్లి మండల అధ్యక్షులు చింతకాయల సురేష్ యాదవ్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, అశోక్, అజయ్, వేములపల్లి మండల ఉపాధ్యక్షులు చంటి పాల్గొన్నారు.



## గోవా యూనివర్సిటీలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ గోడ పత్రికను విడుదల చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

మిర్యాలగూడ , జూలై 27:-( వార్త మిర్రర్) దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఆగస్టు 7న ప్రకటించిన సందర్భంగా గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఆదివారం గోవా యూనివర్సిటీలో మహాసభ పోస్టర్లను విడుదల చేసి అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్, మహేష్ కుమార్, హరి, నవీన్, ఆదిత్య, శివశంకర్, నాగరాజు, చంటి, అంజి రాజు, లోకేష్, అఖిల్, శివ, సాయి పాల్గొన్నారు.



## మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శప్రాయం

మిర్యాలగూడ జూలై 27:- (వార్త మిర్రర్) మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శప్రాయుడని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజులు అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలోని ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా, మిస్సైల్ మెన్ గా అనేక రకాల అత్యాధునిక టెక్నాలజీ కలిగిన ఆయుధాలను తయారు చేయించి దేశానికి అందించారని చెప్పారు. అబ్దుల్ కలాం నిత్యవిద్యార్థిగా అనేక అంశాలు తెలుసుకొని యువతను సన్మార్గంలో నడిపించారని గుర్తు చేశారు. దేశవిదేశాలలో నూతన విధానాలు, ఆవిష్కరణలు చేసి యువత సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి జక్క నాగేశ్వరరావు యాదవ్, బీసీ నాయకులు నేతినేటి వెంకన్న యాదవ్, శ్రీనునాయక్, దుర్గయ్య, అనిల్, సునీల్, సైదులు, రవి, శివచరణ్ రెడ్డి, సతీష్, వినయ్ పాల్గొన్నారు.

## మియాపూర్ లో తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం..

మియాపూర్ వార్త మిర్రర్ : తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జబ్బర్ నాయక్ అధ్యక్షతన మియాపూర్ యం. ఏ. నగర్ యం. సి. పి. ఐ. (యూ) పార్టీ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 50 లక్షల పైగా ఉన్న వారి చైతన్యాన్ని పెంచెందుకు సంఘటిత ఉద్యమాలను చేయాలని మహిళలు యువజనులను విద్యార్థుల వివిధ రంగాలలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులలో గిరిజన సంఘంలో చేర్పించడానికి వారికోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని కోరడం జరిగింది . తాండల గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో ఎస్టీ లంబాడి ఏరుకుల యానాది చెంచులు ఆదివాసులు జనాభాను బహిర్గతం చేయాలి . ఎస్టీలు సాగు చేస్తున్న లావణ్య సీలింగ్ పోడు భూములను స్వాసితంగా పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలి రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్ ఏర్పాటు ప్రభుత్వం అమ్మలు చేయాలి కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఎంపీల స్థానాలను పెంచే పునర్విభజన లో రాష్ట్రం జనాభా యూనిట్ గా కాకుండా జిల్లా జనాభా యూనిట్ గా ఆధారంగా ఎస్టీలను ఎమ్మెల్యే ఎంపీ రిజర్వేషన్ సీట్లు కేటాయించాలి. ఎస్టీలను రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 7.5% ను పెరిగిన జనాభా ఆధారంగా



14 శాతానికి పెంచాలి అని కోరడం జరిగింది. ఈ సమావేశంలో డి శివరాం నాయక్ శంకర్ నాయక్ బాలకృష్ణ నాయక్ సురేష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ శంకర్ నాయక్ ఉదయ్ నాయక్ వెంకట్ నాయక్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పలు ప్రాంతాల్లో మోటార్‌సైకిల్‌పై పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ జూలై 27:- (వార్త మిర్రర్) సహాయకులు, మంది మార్బలం లేకుండా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మోటార్ సైకిల్ పై ఆదివారం పారిశుధ్య పనులు పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణ సంపూర్ణ పారిశుధ్యం కోసం పట్టణంలోని ప్రధాన రహదారిపై పారిశుధ్య పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మున్సిపల్ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పట్టణంలోని ప్రధాన రహదారులపై నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ బైక్ పై పట్టణంలోని పలుచోట్ల సందర్శించి పనులను పర్యవేక్షించి పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. వర్షాకాలం అపరిశుభ్రత వల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు మరింత వేగంగా మెరుగ్గా నిర్వహించాలని ఆయన కోరారు. వీధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆయన కోరారు.



## గద్దర్ కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి జూలై 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-గద్దర్ విగ్రహ దాత కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన గద్దర్ విగ్రహ కమిటీ సభ్యులు నెల ఆగస్టు 10 తారీకు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని ముఖ్య అతిథులుగా రావాలని కోరారు.అదేవిధంగా గద్దర్ కరపత్రాలు ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్దరు విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ శర్మ,గద్దర్ విగ్రహ కమిటీ చైర్మన్ పరుశ పాకుల శేఖర్, గద్దర్ సోషల్ మీడియా ఇంచార్జి సీనియర్ నాయకులు జి సుధాకర్,కళాకారులు బొల్లె జగన్,పాలాది జంగయ్య రేణుక సైదులు నిరంజన్ వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ రామ్ నగర్ లో ఆర్ ఆర్ జ్యువెలర్స్ షోరూం ప్రారంభం.

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఎ బ్లాక్ ఆర్ ఆర్ జ్యువెలర్స్ షోరూం ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ లు ముఖ్యఅతిథి లు గా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా ,జె.బలరామ్ యాదవ్ , తిరుపతి యాదవ్, సుద్దపల్లి విజయ్, కృష్ణ, రాజ మోహన్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, తోట నారాయణ రావు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి తుమ్మల ప్రపోల రామ్ రెడ్డి టీయుజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన. సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ప్రపులూ.రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ నేటి వరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు అన్నారు వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ బట్టు రామచంద్రయ్య.ఓయు విద్యార్థి నాయకుడు కంచర్ల బద్రి మంచాల వెంకటస్వామి. ఎర్ర జాన్సన్ జహంగీర్ కొండాపురం శ్రీను పొట్ట కిరణ్ బాకారం లావణ్య కొత్త రామచందర్ . కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి. తెలంగాణ కొమురయ్య మోహన్ రెడ్డి ముస్తఫా వలమల్ల పెంటయ్య వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు



## యలమంచి ఉదయ్ కిరణ్‌కు అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం

### ::: మియాపూర్‌కు గర్వకారణం జాతీయ గౌరవం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, విశ్వ ఆర్ట్స్ , మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజా మహోత్సవం సందర్భంగా, మియాపూర్‌కు చెందిన ప్రముఖ సామాజిక సేవాకారుడు, యలమంచి ఉదయ్ కిరణ్ ఫౌండర్, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ వేడుకలో, సమాజంపై కలుగజేసిన విశేష ప్రభావాన్ని గుర్తించి, అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం యలమంచి ఉదయ్ కిరణ్ కి అందజేయబడింది. ఇది వ్యక్తిగత కృషికే కాక, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలకు గుర్తింపుగా నిలిచింది.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కళాకారులు, విద్యావేత్తలు, సామాజిక నాయకులు పాల్గొని యలమంచి ఉదయ్ కిరణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..ఈ పురస్కారం నా వ్యక్తిగత గౌరవంగా కాదు. మియాపూర్ ప్రజల ఆశీర్వాదంతో, నా వెంట నడిచిన ప్రతి సేవాదారుని, మద్దతుదారుని సమిష్టిగా అంకితం చేస్తున్నాను. ఇది మరింత సేవకు ప్రేరణగా మారుతుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమం ప్రజలకు సేవా స్ఫూర్తిని పంచుతూ, సమాజంలో మార్పు తేవాలనే సంకల్పాన్ని మరింత బలపరిచింది అని ఆయన తెలిపారు.



## న్యాయ వాదికి శుభాకాంక్షలు తెలిపిన తోటి న్యాయవాదులు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :సీనియర్ న్యాయవాది షేక్ జాకీర్ హుస్సేన్ 53 వ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి కోర్ట్ న్యాయ వాదులు మరియు ఇతర కోర్ట్ న్యాయ వాదులు షేక్ జాకీర్ హుస్సేన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్వకేట్స్ రామకృష్ణ, యాదయ్య, భూమా రమేష్, శ్రీనివాస్, కోమలత, సుస్మిత, పాతిమా, శరత్ తేజ, శ్రీనివాస్ గౌడ్ మరియు ఇతరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు .



## ఘనంగా కార్పొరేటర్ శ్రీకాంత్ కి జన్మదిన వేడుకలు...

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మ దిన సందర్భంగా ఎం.ఎ నగర్ కి చెందిన దూలం రాజు గౌడ్అధ్వర్యంలో వారి మిత్ర బృందం రాజు ముదిరాజ్, బాబ్జీ, మహేష్ లు ఉప్పల పాటి శ్రీకాంత్ నివాసం నాగార్జుననగర్ లో వారి జన్మదిన వేడుకలలో ఆయనను కలసి శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిలిస్తే పలికే ప్రజానాయకులు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని రాజకీయ రంగం లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 27 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పెగ్గర్ల శ్రీధర్ గత కొద్ది కాలం క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి కుమార్తెలు అంజన, శ్రీనీత అనాధలుగా మారిన విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు గతవారం రోజున(1999-2000 బ్యాచ్)ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, శ్రీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి, వారి పిల్లలకు ఏదైనా చేయూత నివ్వాలని నిర్ణయించుకొని, మిత్రులందరు ఏకమై 20,000(ఇరవై వేలు) నగదును వారి పిల్లలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో1999-2000 బ్యాచ్ అల్లీపూర్, కిష్టంపేట, సింగర్ రావు పేట, కురుమపల్లె, మోరపెల్లి, ఆలూరు, రాజనగరం, వీరాపూర్, అయోధ్య, ఉప్పుమడుగు, కన్నాపూర్, శ్రీరామ్ నగర్ లోని తోటి స్నేహితులందరూ పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో సూర్య భగవానునికి ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 27 : ఆదివారం (భానువాసరే ) శ్రావణ మాసం, శుక్ల పక్షం, తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం - సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రమేష్, రాజేష్, అర్చకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన వారంతాపు సంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ శిల్పారామం లో నీ సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ గురువు శ్రీమతి కిరణ్మయి బోనాల ఆధ్వర్యం లో రెండవ రోజు "భారతీయ నృత్యన్వయ మహోత్సవ" ఏ ఫెస్టివల్ అఫ్ పరంపర లో ఆదివారం సంచలన స్కూల్ అఫ్ డాన్స్ శ్రీమతి పద్మకల్యాణ్ శిష్య బృందం ప్రహల్లాద పట్టాభిషేక శబ్దం, వినరో భాగ్యము విష్ణు కథ అంశాలను ప్రదర్శించారు. శ్రీమతి వనశ్రీ జయరాం శిష్యుడు శ్రీ వసీం రాజా మహాదేవ శంభో, జగదోదరణ, దేవం దేవం భజే అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీ రొయ్యూరు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ మరియు ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ ఫౌండర్ మరియు శ్రీమతి వనశ్రీ రావు సంగీత నాటక అకాడమీ విచ్చేసి కళాకారులను అభినందించారు.



## దుర్గాబాయి దేశ్ ముఖ్ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ హాల్లో ముగిసిన గాంధర్వం-3 సమావేశం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 27... విద్యానగర్ దుర్గాబాయి దేశ్ముఖ్ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ హాలు లో నవ్య నాటక సమితి రెండు రోజుల పాటు నిర్వహించిన "గాంధర్వం - 3" ముగింపు సమావేశం ఆదివారం నాడు వైభవంగా ముగిసింది. ముఖ్య అతిథిగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరి మాధవరావు పాల్గొని, సదస్సు లో పాల్గొన్న గురువులకు, కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్కృష్టమైన భారతీయ సంస్కృతిని పరిరక్షించి, భావితరాలకు అందించాలని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 50 మంది పరిశోధకులు ఈ సదస్సు లో పాల్గొని, పరిశోధన అంశాలపై వ్యాసాలు రాయడం చాలా ఆనందదాయక విషయమని అన్నారు. విశ్వవిద్యాలయాలు చేయవలసిన కార్యక్రమాన్ని నవ్య నాటక సమితి నిర్వహించడం అభినందనీయమని అన్నారు.గౌరవ అతిథులుగా ప్రముఖ సంగీత విద్వాంసులు వి. ఆనంద మోహన్, శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ ముతాలిక్, విద్యావేత్త డా. నందూరి విద్యారణ్య స్వామి, వ్యాపారవేత్త రజిత్ ఆకుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధర్వం సదస్సు విజయవంతంగా నిర్వహించిన నిష్ఠల సుధామాల, డా. పి. ఇందిరా హేమ, మధుమతి కులకర్ణిలను మాధవ రావు తదితరులు సత్కరించారు.సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, కార్యదర్శి ఆర్. ఎన్. సుధారాణి, పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యే బాలు నాయక్





చందంపేట జూలై 27 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి ఎక్స్ రోడ్డు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నూతన రేషన్ కార్డులను నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్టి, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.మంత్రి మాట్లాడుతూ. దేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.దేవరకొండ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యంతో భోజనం చేసే విధంగా చర్యలు చేబడుతున్నాం.ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి దే అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు. స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం అని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చని పోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణా డీలర్లు పారదర్శ కంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, లబ్ధిదారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్‌కు ఎస్ఎఫ్ఐ వినతిపత్రం

దేవరకొండ జూలై 27 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారికి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ హాస్టల్ లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి కీ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ విద్యార్థుల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,150 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హాస్టల్లో మౌలిక వసతులు కొరకు అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడాలని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సరైన సమయానికి రాక విద్యార్థులు పై చదువులు చదవలేక మధ్యలోనే విద్యను ఆపేయాల్సిన పరిస్థితి నెలకొందని, పై చదువులకు వెళ్లే విద్యార్థులకు ప్రైవేటు కళాశాలల నుండి స్టడీ, కండక్టు, టిసిలు మెమోలు, ఇవ్వకుండా యజమాన్యం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న సంక్షేమ హాస్టల్ల పరిస్థితి సొంత భవనాలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందిఅని, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రతినెలా తప్పనిసరిగా మెస్ కాస్మోటిక్ చార్జీలు,ఇవ్వాలని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల సమీక్ష నిర్వహించి.విద్యారంగానికి మంత్రిని కేటాయించాలని అన్నారు..మంత్రి గారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ మండల నాయకులు చీమట శివ,నక్క గణేష్,రాసమల్ల మహేష్,ముత్యాల రామలింగం ,ఆర్.అనిల్, ఆర్. చరణ్, పి.మునేష్, బట్టు శివ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూల్ నూతన కమిటీ ఎన్నిక

### - విద్యా సంస్థల అభివృద్ధి కి క్రుషి చేస్తాం - త్రిమూర్తులు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రైవేట్ విద్యా సంస్థల అభివృద్ధి కి క్రుషి చేస్తామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ త్రిమూర్తులు అన్నారు.శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆల్విన్ కాలనీలోని వి.ఆర్ అశోకా గ్రాండ్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు: అధ్యక్ష ులు గా పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ గా లయన్ త్రిమూర్తులు పొన్నాడ, ఖజానాదారులు గా శ్రీని వాస్ రెడ్డి లు ఎన్ను కోబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మం డలం లోని ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామని, విద్యా ప్రమాణాల పెంపు, నిబంధనలలో మార్గనిర్దేశం మరియు సంస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనేకమంది స్కూల్ కరస్పాండెంట్లు మరియు అతిధులు హాజరై, సంఘం అభివృద్ధిలో కీలకమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారనీ కమిటీ సభ్యులు తెలిపారు.



## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: దరిపల్లి ప్రవీణ్ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 27కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి చౌ టుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసా గించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ ఒకటో తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపా రు. అధిక సంఖ్యలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సం ఖ్యలో పాల్గొని నూతన కమిటీ లో సభ్యులుగా కొనసాగాలని కోరారు. తాడూరి డిసిఎం ఆం జనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొం డూరు మాజీ ఉపసర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్య, తీగుళ్ల నరసింహ, సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.





## ఆగస్టు 7న గోవా జాతీయ ఓబీసీ మహాసభకు డిప్యూటీ సీఎం భట్టి, ఎంపిలు అసదుద్దీన్, రవిచంద్రలకు ఆహ్వానం

### బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగం గౌడ్

మిర్యాలగూడ , జూలై 27:- దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలైన రోజు ఆగస్టు 7న గోవాలో నిర్వహించే జాతీయ ఓబీసీ పదవ మహాసభకు రావాలని దారుస్సలాంలో ఎఐఎంఐఎం కార్యాలయంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రని వారి నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజూల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించినట్లు రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ పేర్కొన్నారు. జాతీయ ఓబీసీ మహాసభకు 29 రాష్ట్రాల నుండి అన్ని పార్టీల నుంచి ఓబీసీ నాయకులు హాజరవుతున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్, కనకాల శ్యామ్, కుర్మా నాగరాజు, నరసింహ, జాజుల భాస్కర్ పాల్గొన్నారు

# లగ్జరీ కారు .. స్పెషల్ గేరు..

**• పర్సనలైజేషన్‌కు సంపన్నుల ప్రాధాన్యత • ప్రత్యేక హంగులతో లిమిటెడ్ ఎడిషన్లు • సాధారణ మోడల్స్‌తో పోలిస్తే అధిక రేటు**









**లగ్జరీ కార్ల కంపెనీలు మరింత పర్సనలైజ్డ్ అనుభూతిని అందించే కార్లతో సంపన్న కస్టమర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగా స్పెషల్, లిమిటెడ్ ఎడిషన్ వేరియంట్లను ప్రవేశపెడుతున్నాయి. తద్వారా భారీ మార్జిన్లుండే సెగ్మెంట్‌లో వాటాను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశీయంగా రూ. 50 లక్షలకు పైగా ఉండే లగ్జరీ కార్ల మోడల్స్ గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 51,500 యూనిట్లు అమ్ముడైనట్లు పరిశ్రమ వర్గాల అంచనా. అయితే, శాతాలపరంగా వృద్ధి గత మూడేళ్ల కనిష్టమైన 3.3 శాతానికే పరిమితమైంది. అంతర్జాతీయంగా అనిశ్చితులు, స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుండటం వంటి అంశాలు ఇందుకు కారణంగా నిల్చాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో 55.3 శాతం వృద్ధి చెందిన లగ్జరీ కార్ల అమ్మకాలు 2024 ఆర్థిక సంవత్సరంలో 16.7 శాతంగా నమోదయ్యాయి. తాజా గా ఇది గణనీయంగా పడిపోవడంతో కొత్త మార్గాలను అన్వేషిస్తున్న కంపెనీలు.. లిమిటెడ్ ఎడిషన్ల బాట పట్టాయి.**

### హెచ్‌ఎన్‌ఐల జోరు ..

భారత్‌లో 1 కోటి డాలర్ల పైగా (సుమారు రూ. 85 కోట్లు) సంపద ఉన్న అత్యంత సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరు గుతుండటంతో లగ్జరీ బ్రాండ్లు.. సదరు సంపన్నులపై మరింతగా దృష్టి పెడుతున్నాయి. నైట్ ఫ్రాంక్ నివేదిక ప్రకారం గతేడాది అత్యంత సంపన్నుల (హెచ్‌ఎన్‌ఐ) సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. సంపన్న కస్టమర్లు తమ హోదాను, అంతస్తును ప్రతిబింబించే కార్లను కోరు కుంటున్నారు. ఈ నేపథ్యంలోనే మె ర్సిడెస్%-%బెంజ్, బీఎండబ్ల్యూ, జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జేఎల్‌ఆర్), మినీలాంటి ఆటో దిగ్గజాలు తమ ప్రస్తుత మోడల్స్‌లో స్పెషల్ ఎడిషన్లు, హైపర్ కస్టమైజ్డ్ వెర్షన్లను ప్రవేశపెడుతున్నాయి. లగ్జరీ కార్ల సెగ్మెంట్లో దాదాపు 45 శాతంవాటాతో మెర్సిడెస్ బెంజ్ అగ్రగామిగా ఉంటోంది. తర్వాత స్థానాల్లో బీఎండబ్ల్యూ, జేఎల్‌ఆర్, ఆడి మొదలైనవి ఉన్నాయి. టాప్ ఎండ్ కస్టమర్లు ప్రీమియం అనుభూతి కోసం మరింత ఎక్కువ చెల్లించేందుకు సుముఖంగా ఉంటుండటంతో, ఈ కార్ల కంపెనీలు కొత్త ఆవిష్కరణలకు తెర తీస్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో టాటా మోటార్స్‌లో భాగమైన జేఎల్‌ఆర్ కొత్తగా డిఫెండర్ ఆక్టా పేరిట తమ స్టాండర్డ్ డిఫెండర్‌కి సంబంధించిన ప్రత్యేక వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. దీని ధర రెగ్యులర్ మోడల్‌తో పోలిస్తే దాదాపు 50 శాతం అధికంగా రూ. 2.59 కోట్లు పలికింది. ఎక్స్‌క్లూజివ్ పెయింట్ షేడ్స్, కస్టమైజ్డ్ ఇంటీరియర్స్, పర్ఫార్మెన్స్ అప్‌గ్రేడేషన్ మొద లైన ప్రత్యేకతలు ఇందులో ఉన్నాయి.

మెర్సిడెస్-బెంజ్ సంస్థ మరింత వ్యక్తిగతీకరించడంపై ఫోకస్ పెడుతోంది. తమ టాప్ ఎండ్ లగ్జరీ కస్టమర్లు, సేకరణకర్తలకు హైపర్%-%పర్సనలైజేషన్ అంశం చాలా కీలకంగా ఉంటోందని మెర్సిడెస్ బెంజ్ వర్గాలు తెలిపాయి. తమ మాన్యుఫ్యాక్టర్ శ్రేణి, ఇతరత్రా ప్రత్యేక ఎడిషన్లకు అసాధారణ డిమాండ్ కనిపించిందని పేర్కొన్నాయి. ఏఎంజీ జీ63 గ్రాండ్ ఎడిషన్‌లో ప్రవేశపెట్టిన మొత్తం 25 యూనిట్లు కేవలం కొద్ది నిమిషాల వ్యవధిలో అమ్ముడైపోయినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. దీని ధర రూ. 4 కోట్లు. ఇక ఈ ఏడాది మార్చి 17న ప్రవేశపెట్టిన మేబ్యాక్ ఎస్‌ఎల్ 680 మోనోగ్రామ్ సిరీస్‌ను ఉదయం ప్రవేశపెడితే సాయంకాలానికల్లా మొత్తం బుక్ అయిపోయాయి. రెండు రోజుల క్రితమే కొంపెనీ కొత్తగా ఏఎంజీ జీ63 'కలెక్టర్స్ ఎడిషన్'ను ఆవిష్కరించింది. దీని ధర రూ. 4.3 కోట్లు. కేవలం 30 యూనిట్లే విక్రయిస్తున్నట్లు సంస్థ తెలిపింది. చాలాకాలంగా తాము కార్ల కస్టమైజేషన్‌ను అందిస్తున్నామని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. కలెక్టర్స్ ఎడిషన్‌ను బెంగళూరులోని మెర్సిడెస్%-%బెంజ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా (ఎంబీఆర్‌డీఐ)తో కలిసి, భారత పరిస్థితులకు అనుగుణంగా కంపెనీ రూపొందించింది. మరికొన్ని బ్రాండ్లను చూస్తే ఎం340ఐ మోడల్‌ను బీఎండబ్ల్యూ రూ. 75,90,000కు విక్రయిస్తోంది. ఇప్పటివరకు 1,000 పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి. మరోవైపు రేంజ్ రోవర్ రణ్‌థంబోర్ ప్రత్యేక ఎడిషన్ రేటు రెగ్యులర్ వెర్షన్‌తో పోలిస్తే రూ. 43 లక్షలు అధికంగా రూ. 4.98 కోట్లకు (ఎక్స్%-%షోరూం) అమ్ముడయ్యింది. మొత్తం 12 వాహనాలూ అమ్ముడైపోయాయి. అటు మినీ కూపర్ ఎస్ జాన్ కూపర్ ధర రూ. 55,90,000గా ఉండగా, మొదటి లాట్ స్వల్ప వ్యవధిలోనే అమ్ముడైపోయింది.

### ఉభయతారకంగా ..

వినూత్నంగా తీర్చిదిద్దిన ఇంటీరియర్స్, లుక్‌తో ఈ మోడల్స్ అత్యంత మెరుగైన పనితీరు కనపర్చేవిగా ఉంటాయని జేఎల్‌ఆర్ ఇండియా వర్గాలు తెలిపాయి. ఇలా లిమిటెడ్ ఎడిషన్లు, స్పెషల్ ఎడిషన్ మోడల్స్‌ను ప్రవేశపెట్టడమనేది ఇటు కంపెనీలకు, అటు కస్టమర్లకు .. రెండు వర్గాలకూ ప్రయోజనకరమైన విషయమని ఎస్ అండ్ పీ గ్లోబల్ మొబిలిటీ డైరెక్టర్ పునీత్ గుప్తా తెలిపారు. సదరు మోడల్ జీవితకాలాన్ని, కొనుగోలుదార్లను పెంచుకునేందుకు ఇది కంపెనీలకు ఉపయోగపడుతుంది. అదే సమయంలో ఓవరాల్ లుక్, ఫీల్, ఇంటీరియర్స్, పనితీరుపరంగా ఒక విశిష్టమైన గుర్తింపు పొందడమనేది కస్టమర్లకు ప్రయోజనకరమైన అంశంగా ఉంటుంది. తక్కువ మొత్తం పెట్టుబడితో అధిక మార్జిన్లను పొందే అవకాశం ఉండటంతో కంపెనీలకూ

ఆదాయాలపరంగా బాగుంటోంది.

## బంగారం ధరల్లో స్వల్ప ఊరట.. తులం ఎంతంటే..

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర(%ుశీఙుఎ +శీశ్రీ‌ ్ఛవ%) సోమవారం కాస్తా ఊరటనిచ్చింది. వివిధ ప్రాంతాల్లో ఈ రోజు గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.93,050 (22 క్యారెట్స్), రూ.1,01,510 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. క్రితం రోజు ముగింపు ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.150, రూ.170 తగ్గింది. చెన్నైలో సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.150, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.170 తగ్గింది. దీంతో గోల్డ్ రేటు రూ.93,050 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.1,01,510 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే తగ్గింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.150 దిగి రూ.93,200కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.170 తగ్గి రూ.1,01,660 వద్దకు చేరింది.

**వెండి ధరలు:** బంగారం ధరలు సోమవారం తగ్గినట్లుగానే వెండి ధరలు(%వాఱశ్రీఙవతీ ూతీఱఛవ%) కూడా వినియోగదారులకు కొంత ఊరట కల్పించాయి. క్రితం ముగింపు ధరలతో పోలిస్తే కేజీ వెండి ధరపై రూ.100 తగ్గింది. దాంతో కేజీ వెండి రేటు రూ.1,19,900 వద్దకు చేరింది.

## ప్రత్యామ్నాయ పెట్టుబడులకు డిమాండ్

### ఏఐఎఫ్ ఏయూఎం రూ.5.38 లక్షల కోట్లు

### 2024%-%25 క్యూ4లో 32 శాతం పెరుగుదల



ప్రత్యామ్నాయ పెట్టుబడి సాధనాలకు (ఏఐఎఫ్/ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్) ఆదరణ పెరుగుతోంది. వీటి నిర్వహణలోని ఆస్తులు 2025 మార్చి త్రైమాసికం చివరికి రూ.5.38 లక్షల కోట్లకు దూసుకెళ్లాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం చివరికి ఉన్న రూ.4.07లక్షల కోట్లతో పోల్చి చూస్తే 32 శాతం పెరిగినట్టు సెబీ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అధిక ధనవంతులు, ఫ్యామిలీ ఆఫీస్‌ల అస్సెట్ అలోకేషన్‌లో (పెట్టుబడుల కేటాయింపులు) స్పష్టమైన మార్పును ఈ గణంకాలు సూచిస్తున్నాయి. ఈక్విటీ మార్కెట్లో అస్థిరతలు పెరిగిపోవడం, అంతర్జాతీయంగా స్థూల ఆర్థిక పరిస్థితుల్లో మార్పు నేపథ్యంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను మరింత వైవిధ్యం చేసుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వడమే ఏఐఎఫ్ ఆస్తుల వృద్ధికి దోహదపడినట్టు పెట్టుబడి సలహా సేవల సంస్థ 'మల్టీ యాక్ట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్' వెల్లడించింది. సంప్రదాయ ఈక్విటీ, డెట్ పెట్టుబడులకే పరిమితం కావడం నుంచి ఇతర సాధనాల వైపు ఇన్వెస్టర్లు మళ్లుతున్నారనడానికి నిదర్శనంగా పేర్కొంది.

## ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధ ప్రభావం.. మన వాణిజ్యంపై ఎంత?



ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రతరమైతే ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతుందని.. విమాన, సముద్ర రవాణా ఛార్జీలు పెరుగుతాయని సరకు ఎగుమతిదార్లు అంచనా వేస్తున్నారు. స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్, ఎర్ర సముద్రం మీదుగా ప్రయాణించాల్సిన వ్యాపార నౌకల కదలికలపైనా ప్రభావం పడుతుందని పేర్కొంటున్నారు. మన దేశం నుంచి ఐరోపా దేశాలకు నౌకల్లో ఎగుమతి అయ్యే సరకులో 80% ఎర్రసముద్రం మీదుగానే వెళ్తోంది. స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మూత పడితే.. దేశంలోకి దిగుమతి అయ్యే ముడి చమురులో మూడింట రెండొంతులు, ద్రవరూప సహజవాయువు (ఎల్‌ఎన్‌జీ) దిగుమతుల్లో సగం వరకు స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మార్గంలోనే వస్తాయి. ఈ మార్గాన్ని మూసేస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది. 21 మైళ్ల వెడల్పు ఉండే ఈ జలమార్గం ద్వారానే అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో అయిదో వంతు జరుగుతోంది. మన చమురు అవసరాల్లో 80% వరకు దిగుమతులపైనే ఆధారపడి ఉన్నాం. స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్‌ను మూసేస్తే, మనదేశానికి చమురు తెప్పించుకోవడానికి మరింత వ్యయప్రయాసలు తప్పవు. ఇందువల్ల.. చమురు ధరలు పెరుగుతాయి. రవాణా ఛార్జీలూ అధికమవుతాయి. నౌకా వ్యయాలు, బీమా ప్రీమియాలు పెరగడం ఇందుకు నేపథ్యం. దీని వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుంది. రూపాయి ఒత్తిడికి గురవుతుంది. ద్రవ్య నిర్వహణ సంక్లిష్టమవుతుంది. ఐరోపా, ఉత్తర ఆఫ్రికా, అమెరికా తూర్పు తీరానికి మన ఎగుమతుల్లో 30% బాబ్ ఎల్ మాండెబ్ స్ట్రెయిట్ నుంచే వెళతాయి. ఈ మార్గంలోనూ అవాంతరాలు కలిగే అవకాశం ఉందని జీటీఆర్‌ఐ అంటోంది. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల ఫలితంగా ఎదురవుతున్న పరిస్థితులను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. షిప్పింగ్ కంపెనీలు, కంటైనర్ సంస్థలు, ఇతర అన్ని వర్గాలతో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయనుందని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. భారత వాణిజ్యంపై పడే ప్రభావాన్ని ఇందులో మదింపు చేస్తారు. సమస్యలకు ఏ విధంగా పరిష్కారం చూపొచ్చో నిర్ణయించి, అమలు చేస్తారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం కారణంగా మనదేశంలో బాస్మతీ బియ్యం ధరలు తగ్గే వీలుంది. గత రెండు నెలలుగా అధిక ఎగుమతుల కారణంగా దేశీయంగా సరఫరా తగ్గి, బాస్మతీబియ్యం ధరలు 15-20% పెరిగాయి. ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో ఏర్పడ్డ పరిస్థితుల వల్ల మనదేశం నుంచి ఇరాన్‌కు బాస్మతీ బియ్యం ఎగుమతులు తగ్గనున్నాయని అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (అపెడా) అంచనా వేస్తోంది. అదే జరిగితే కొద్ది వారాల్లో దేశీయంగా వీటి ధరలు తగ్గనున్నాయి.



## దేశమంతా ఒకే ధరకు ఈ కారు!

బీఎండబ్ల్యూ ఇండియా తన ఎలక్ట్రిక్ సెడాన్ ఐ7 కారును దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే ఎక్స్-షోరూమ్ ధర(రూ.2.05 కోట్లు)కు అందిస్తున్నట్లు తెలిపింది. ఇందులో రిజిస్ట్రేషన్ ఫీజు, జీఎస్‌టీ, కాంపెన్సేషన్ సెస్(రాష్ట్రాల ఆదాయాల భర్తీ కోసం ఉద్దేశించినది) ఉంటాయి. కొత్త ధరల ప్రకారం, కస్టమర్లు బీఎండబ్ల్యూ ఐ7కు సంబంధించి రిజిస్ట్రేషన్ ఖర్చును చెల్లించాల్సిన అవసరం లేదు. కంపెనీయే చెల్లిస్తుంది. కస్టమర్లు బీమా, టీసీఎస్(మూలం వద్దే పన్ను వసూలు), స్థానిక సెస్‌లను మాత్రమే చెల్లించాలి. "రిజిస్ట్రేషన్ పన్నులు ప్రతి రాష్ట్రంలో వేర్వేరుగా ఉన్నాయి. రాష్ట్రంలో కూడా ఇది కాలానుగుణంగా మారుతూ ఉంటుంది. ఈ పరిస్థితి కొనుగోలుదారుల్లో అనిశ్చితిని సృష్టిస్తుంది. దీన్ని అధిగమించేందుకు దేశమంతా ఒకే ధరకు వాహనాన్ని అందిస్తున్నాము" అని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా అధ్యక్షుడు విక్రమ్ పావా తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రలో లేదా మరే ఇతర రాష్ట్రంలో కస్టమర్ ఉన్నా, రిజిస్ట్రేషన్ పన్నులో ఉన్న తేడాతో సంబంధం లేకుండా అందరికీ ఒకే ధరకు వాహనం లభిస్తుందన్నారు. కస్టమర్ కేంద్రీకృత సేవలపై మరింత దృష్టి సారించడంతో పాటు ఎలక్ట్రిక్ మొబిలిటీ వినియోగాన్ని ప్రోత్సహించడం తమ ముఖ్య ఉద్దేశమని పావా పేర్కొన్నారు.




## జర్మన్ బ్రాండ్‌తో చేతులు కలిపిన నీరజ్ చోప్రా

ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత 'నీరజ్ చోప్రా'.. జర్మన్ ఆటోమోటివ్ దిగ్గజం 'ఆడి ఇండియా'తో భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా వెల్లడించింది. దీనికి సంబంధించిన ట్వీట్ కూడా నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని జేఎస్‌డబ్ల్యు స్పోర్ట్స్ కూడా ధ్రువీకరించింది. "నీరజ్ చోప్రా శ్రేష్ఠతకు మాత్రమే కాదు, దృఢ సంకల్పం, ముందుకు సాగడానికి చిహ్నం. చోప్రా దృష్టి, వేగం, అసమానమైన పనితీరు తమ బ్రాండ్‌తో సంపూర్ణంగా సరిపోతాయి" అని ఆడి ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ అన్నారు. మార్కెట్లో అత్యధిక ప్రజాదరణ పొందిన ఆడి కంపెనీ.. 2025 మొదటి త్రైమాసికంలో అమ్మకాల్లో 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2024లో కంపెనీ భారతీయ విఫణిలో లక్ష కార్లను విక్రయించింది. ఎప్పటికప్పుడు సరికొత్త మోడల్స్ లాంచ్ చేస్తూ.. ప్రత్యర్థులకు సైతం గట్టి పోటీ ఇస్తున్న కంపెనీ ఇటీవల.. ఆర్ఎస్ క్యూ8 పర్ఫామెన్స్ కారును రూ. 2.49 కోట్ల (ఎక్స్ షోరూమ్) ధరతో లాంచ్ చేసింది.

## 825 బిలియన్ డాలర్ల ఎగుమతులు

బెర్న్: ప్రపంచ వాణిజ్యం భౌగోళిక రాజకీయంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని.. అయినా భారత్ 2025-26లో 825 బిలియన్ డాలర్ల ఎగుమతులను (రూ.70.12 లక్షల కోట్లు) సాధిస్తుందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పోరు, రెడ్‌సీ సక్షోభాలను ప్రస్తావించారు. సవాళ్లతో కూడిన సందర్భాల్లో భారత్ విజేతగా నిలిచినట్టు గుర్తు చేశారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ 2024%-%25లో భారత్ 825 బిలియన్ డాలర్ల ఎగుమతులను నమోదు చేసినట్టు చెప్పారు. కొన్ని సంస్థల అంచనాల ప్రకారం అంతర్జాతీయ వాణిజ్యం క్షీణతను చవిచూడనుందని మంత్రి చెప్పారు. భారతీయ ఎగుమతిదారుల సమాఖ్య (ఎఫ్ఐఈవో) మాత్రం 2025-26లో ఎగుమతులు 21 శాతం పెరిగి ట్రిలియన్ డాలర్లుగా ఉంటాయని అంచనా వేసింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు పెరిగిపోయిన తరుణంలో కొనుగోలుదారులు తమ సోర్సింగ్ (ముడి సరుకుల సమీకరణ)ను వైవిధ్యం చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తుండడం వృద్ధికి అనుకూలిస్తుందని ఎఫ్ఐఈవో ప్రెసిడెంట్ ఎస్‌సీ రల్హాన్ తెలిపారు. ఎఫ్ఐఈవో అంచనా మేరకు 2025-26లో వస్తు ఎగుమతులు 12 శాతం పెరిగి 525%-%535 బిలియన్ డాలర్లుగా ఉండనున్నాయి. 2024 -25లో వస్తు ఎగుమతులు 437 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సేవల గుమతులు గత ఆర్థిక సంవత్సరంలో 387 బిలియన్ డాలర్లుగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో ఇవి 20 శాతం పెరిగి 465%-%475 బిలియన్ డాలర్లకు చేరుకోచ్చన్నది ఎఫ్ఐఈవో అంచనా.

### ఎఫ్‌టీఏలతో సానుకూలత

యూఏఈ, ఆస్ట్రేలియా, ఐరోపా ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ)తో భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) ఎగుమతుల వృద్ధికి అనుకూలిస్తుందని ఎఫ్ఐఈవో అంచనా వేస్తోంది. ఇందులో ఈఎఫ్‌టీఏతో ఒప్పందం ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. కాంగ్రెస్ పాలనలో కుదిరిన ఎఫ్‌టీఏలు దేశీ సంస్థలకు నష్టం చేసినట్టు వాణిజ్య మంత్రి గోయల్ అన్నారు. పోటీ దేశాలైన ఆసియా దేశాలతో ఒప్పందాలు చేసుకోగా, అవి కూడా సమతుల్యంగా లేనట్టు చెప్పారు. ఆయా దేశాలకు భారత్ మార్కెట్ అవకాశాలు కల్పించగా, బదులుగా మనకు మంచి అవకాశాలు దక్కలేదన్నారు. మోదీ సర్కారు మాత్రం అభివృద్ధి చెందిన దేశాలైన ఆస్ట్రేలియా, యూకే, ఈఎఫ్‌టీఏ, ఈయూ, యూఏఈ, ఒమన్ తదితర దేశాలతో ఒప్పందాలు చేసుకుంటున్నట్టు చెప్పారు.